


# విజయభాను

విశాఖపట్నం, శనివారం 30-04-2023 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 191 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## కాశీలో తెలుగు సంగమం గంగా పుష్కర ఆరాధన..
## శుభాకాంక్షలు చెప్పిన మోదీ..



లక్నో: శనివారం సాయంత్రం కాశీలో తెలుగు సంగమం – గంగా పుష్కర ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ కాశీ తెలుగు సమితి గౌరవాధ్యక్షులు, బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నేతృత్వం వహించారు. కాశీ తెలుగు సంగమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు.

'కాశీకి తెలుగు ప్రజలకు మధ్య ప్రాచీన సంబంధం ఉంది. ఏపీ, తెలంగాణ భక్తులు అత్యంత ఆరాధన భావంతో ఉంటారు. తైలంగ్ స్వామిని కాశీలో నడుస్తున్న మహాశివుడుగా అభివర్ణిస్తారు. జిడ్డు కృష్ణమూర్తినీ ప్రజలు గుర్తుంచుకున్నారు. వేములవాడను దక్షిణ కాశీగా అభివర్ణిస్తారు. కాశీ మజిలీ కథలు తెలుగు ప్రజలతో మమేకమై ఉన్నాయి. ఇదంతా తరతరాలుగా భారత వారసత్వం. కాశీని ఎంతో అభివృద్ధి చేస్తున్నాం.

వారణాసి – బెనారస్ మధ్య రోప్ వే నిర్మిస్తున్నాం. ఏపీలో ఏటి కొప్పాక బొమ్మలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. గంగా పుష్కరాల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మోదీ పేర్కొన్నారు.

# నెరవేరనున్న ఉత్తరాంధ్ర కలలు

- భోగాపురం ఎయిర్పోర్ట్ - వైజాగ్ టెక్ పార్క్ కు మూడో తేదీన శంకుస్థాపన
- వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వెల్లడి
- ఏర్పాట్లను పరిశీలించిన వై వి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ తదితరులు



విశాఖపట్నం / మధురవాడ (విజయభాను న్యూస్): ఉత్తరాంధ్ర జిల్లాలకు తలమానికంగా నిలవనున్న వివిధ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే నెల మూడో తేదీన శంకుస్థాపన చేయనున్నారని వైయస్ఆర్సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి చెప్పారు. సుమారు 3,500 కోట్ల రూపాయలతో విశాఖ ఐటీ సెజ్ లోని హిల్ నెంబర్ 4 మీద నిర్మించనున్న వైజాగ్ టెక్ పార్క్ ( అదానీ డేటా సెంటర్) కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే నెల మూడో తేదీన శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించి హిల్ నెంబర్ 3 మీద నిర్మిస్తున్న హెలిప్యాడ్ ను, హిల్ నెంబర్ 4 మీద నిర్మించనున్న డేటా సెంటర్ కు సంబంధించిన ఏర్పాట్లను వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశీల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ కలెక్టర్ మల్లికార్జున, నగర్ పోలీస్ కమిషనర్ తదితరులు శనివారం ఉదయం పరిశీలించారు. అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మిస్తామని చెప్పిందని, అన్నమాట ప్రకారమే వచ్చే నెల మూడో తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, వెంటనే పనులు మొదలుపెట్టనున్నారని చెప్పారు. అలాగే విశాఖ నగరానికి పేరు తెచ్చే విధంగా వైజాగ్ టెక్ పార్క్( అదానీ డేటా సెంటర్) నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడో తేదీన శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. 134 ఎకరాలలో నిర్మిస్తున్న ఈ టెక్ పార్కు మూడు దశలలో ఏడేళ్లలో పూర్తి చేస్తామని సుబ్బారెడ్డి వివరించారు. ఈ టిక్ పార్క్ ద్వారా సుమారు 39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాం కాబట్టి ప్రజలు మమ్మల్ని విశ్వసిస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు.

### టిడిపివి రాజకీయ ఫలకాలు : మంత్రి అమర్నాథ్

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన శిలాఫలకాలు కేవలం రాజకీయం కోసమే అని అన్నారు. ఆ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క భారీ ప్రాజెక్టునైనా ప్రారంభించి పూర్తి చేసిందా? అని ఆయన ప్రశ్నించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని నమ్మలేదని, వచ్చే ఎన్నికల్లో కూడా టిడిపికి, చంద్రబాబు నాయుడుకి పలకలే మిగులుతాయని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు.

భోగాపురం ఎయిర్పోర్ట్ కు రెండోసారి శంకుస్థాపన చేస్తున్నామని జరుగుతున్న దుష్ప్రచారంపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ 2019 మార్చి 10వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి ఫిబ్రవరి 15వ తేదీన శంకుస్థాపన చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. తమది నిబద్ధతతో కూడిన ప్రభుత్వం కాబట్టే ఎన్నికలకు సంవత్సరానికి ముందే భోగాపురం ఎయిర్పోర్ట్ శంకుస్థాపన చేయడంతో పాటు, వెంటనే పనులు ప్రారంభించే

తరువాయి 2లో..

## పాక్, చైనా మినహా.. అన్ని దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగిస్తుంది

: భారత విదేశాంగ మంత్రి జైశంకర్



డొమినికన్ రిపబ్లిక్ : పాకిస్థాన్, చైనాలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ మరోసారి ధ్వజమెత్తారు. పాక్, చైనా మినహా మిగిలిన పొరుగు దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలను మెరుగు పరుచుకుంటుందన్నారు. ప్రస్తుతం డొమినికన్ రిపబ్లిక్ పర్యటనలో ఉన్న జై శంకర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. డొమినికన్ రిపబ్లిక్‌లో ఆయన తొలిసారి పర్యటించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "అమెరికా, ఐరోపా, రష్యా, జపాన్ ఇలా ఏ దేశంతోనైనా ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం తో ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు భారత్ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'ని తీసుకొచ్చింది. దీంతోపాటు ఇండో- పసిఫిక్ ప్రాంతంలోని అన్ని దేశాలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకుంది. క్వాడ్ లో సభ్యదేశంగా ఉంటూ ఇండో-పసిఫిక్ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తోంది. ఐటూయూటూ (భారత్, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా–I2U2)లోనూ సభ్యదేశంగా ఉంది. పొరుగు దేశాల అభివృద్ధి

తరువాయి 2లో..

# బాబుతో పవన్ భేటీ

### తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ



హైదరాబాద్, (విజయభాను న్యూస్) : తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి చేరుకున్న పవన్ కల్యాణ్ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చిస్తున్నట్టు సమాచారం. తెదేపా, జనసేన మధ్య పొత్తు ఉంటుందని జోరుగా ప్రచారం సాగుతున్న తరుణంలో చంద్రబాబుతో పవన్ భేటీ కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వైకాపా ప్రభుత్వ విధానాలపై ఇరు పార్టీలు కలిసి ఐక్యంగా ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చిస్తున్నట్టు సమాచారం.

పొత్తులపై ఇప్పటి కిప్పుడు స్పష్టమైన నిర్ణయం ప్రకటించక పోయినప్పటికీ.. రాజకీయంగా ఎలా ముందుకెళ్లాలనేదానిపై సమాలోచనలు జరిపినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనీవ్వమని ఇప్పటికే పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో ఇరువురు నేతలూ భేటీ కావడం ఇది మూడోసారి.

## ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు..


అమరావతి, (విజయభాను న్యూస్) : ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. బీసీ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్‌గా అనంతరాము బాధ్యతలు నిర్వహించ నున్నారు. సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా జి.జయలక్ష్మి, ఎక్సైజ్ శాఖ స్పెషల్ సీఎస్‌గా రజత్ భార్గవ బదిలీ అయ్యారు. పర్యాటక, సంస్కృతికశాఖ అదనపు బాధ్యతలు కూడా రజత్ భార్గవకు అప్పగించారు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ బాధ్యతలను సీఎస్ పర్యవేక్షించనున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఇంతియాజ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.




# జగనన్న హౌసింగ్ పనులను వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున అన్నారు. శనివారం ఉదయం జగనన్న గృహ నిర్మాణ పథకం, మౌలిక సదుపాయాల కల్పన పై కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, విఎమ్ఆర్డిఏ ఇంజనీరింగ్ సిబ్బంది, హౌసింగ్ , జీవీఎంసీ, రెవెన్యూ , అన్ని లైన్ డిపార్ట్మెంట్లు తదితర జిల్లా శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో జగనన్న గృహ నిర్మాణ పథకం చాలా ముఖ్యమైన కార్యక్రమమని అన్నారు. లక్ష్యాల ప్రకారం పనులను చేయాలనీ మరియు కనీసం 50% ఇండ్లను మే 15వ తేదీలోపు BL దశకు తీసుకురావాలని ఆదేశించారు. విశాఖ జిల్లాలో గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం ద్వారా నిర్మించు ఇళ్ళ నిర్మాణాలు అధికంగా ఉన్నందున అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని , వీలైనంత

తరువాయి 2లో..

# చందనోత్సవ నిర్వహణపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

## – జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిపాశర్ల ప్రసాద్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చందనోత్సవంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందనోత్సవంలో రెండు అపచారాలు జరిగాయని చెప్పారు. ఆలయంలోపల ఆగమ శాస్త్ర పండితులతో సంప్రదించకుండా ఏర్పాట్ల పేరుతో గోతులు తవ్వించి తప్పుచేశారని అన్నారు. స్థానాచార్యులు అభ్యంతరం చెప్పడంతో గోతులు తవ్వడం విరమించారని చెప్పారు. అంతరాలయంలో స్వామి నిజరూపాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించేటప్పుడు నియంత్రించలేకపోయారని అన్నారు. నిజరూప దర్శనం సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నాము అని చెప్పారు. ఇది రాజ్యాంగం పై కుట్రగా రాజ్యాంగ ధిక్కరణగా భావిస్తున్నాము అని అన్నారు. డిజిపి కి, గవర్నర్ కు ఫిర్యాదు చేస్తాము వారు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పాశర్ల చెప్పారు.తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకోసం టిడిపికి అనుబంధంగా సంస్థలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పడాలని నిర్ణయించామని చెప్పారు. చిరు వ్యాపారస్తులకి అధిక అద్దె వసూళ్లు భారంగా మారాయని అన్నారు అడ్వాన్స్ కింద అద్దె లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని చెప్పారు.

# ఏ యూ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్ధులకు వీడ్కోలు వేడుకలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగ సమావేశమందిరంలో లో యం ఏ తెలుగు రెండవ సంవత్సరం విద్యార్ధులకు మొదటి సంవత్సర విద్యార్ధులచే వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వీడ్కోలు వేడుకల కార్యక్రమానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు సభాధ్యక్షులుగా వ్యవహారించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు మానవీయ సంబంధాలు మెరుగుపర్చుకోవాలని ఇంటికి అలంకారప్రాయంగా గాక అందంగా అలంకరించే వస్తువు వలె వ్యక్తి ఎదిగినప్పుడే కుటుంబానికి సమాజానికి విలువ ఉంటుందని, విద్యార్థి దశలో నేర్చుకునే విద్య కంటే ఇప్పుడు జీవితం లో నేర్చుకునే పాఠాలే ఎక్కవ గా ఉంటాయని వాటిని ఆకళింపు చేసుకొంటూ అవగాహనతో ముందుకు నడుస్తూ తన జీవన సోపానాన్ని తామే ఏర్పరుచుకోవాలని తెలియజేసారు.విద్యార్ధులు ప్రాచీన సాహిత్యం లో కధల ద్వారా మానవీయ నైతిక విలువలు గ్రహించాలన్నారు.ఆధునిక సాహిత్యం ద్వారా సమసమాజంలో ఉన్న సాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి కవులు చేసిన ప్రయత్నాలను గ్రహించి ఈ రెండు సాహిత్యాల మేళవింపుతో జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు.అప్పుడే సమాజ పురోభివృద్ధికి తాను ఏమి చేయగలమనే దృక్పధం అలవడుతుందన్నారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ విద్యార్థి దశ చాల క్లిష్టమైనదని దానిని అధిగమించిన వ్యక్తి దేనినైనా సాధిస్తాడని అందుకు క్రమశిక్షణ ,సమయపాలన,ఆశయం అనే సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా పాటించాలన్నారు .విద్యార్ధులు సృజనశీలతను పెంపొందించుకుంటూ మృదు నైపుణ్యాలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకున్నప్పుడు ఏ వ్యక్తి అయినా అత్యున్నత స్థానాన్ని అందుకోగలడన్నారు.మనిషి మనీషిగా ఎదిగినప్పుడే జీవితం సార్థకం అవుతుందన్నారు. సమావేశ అనంతరం విద్యార్థినీ విద్యార్ధులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెంద్యాల లావణ్య, శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి),అధ్యాపకేతర సిబ్బంది ,పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్ధులు పాల్గొన్నారు.

# అప్పన్న అన్నప్రసాదమనుకు 1లక్ష విరాళం



సింహాచలం: శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదం నకు విశాఖపట్నం లలితా నగర్ కు చెందిన వారణాసి ప్రమీల శ్రీనివాస్ దంపతులు శుక్రవారం శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదం నకు మే ఐ హెల్ప్ యు నందుగల డొనేషన్ కౌంటర్ నందు రూ:101.116/- నగదు రూపంలో అందించారు వీరికి స్వామి వారి అన్నదానం బాండ్ పిఆర్ఓ నాయుడు అందించారు వీరికి దర్శనం అనంతరము వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ప్రాణం తీసిన ఈత సరదా..

మధురవాడ (విజయభాను న్యూస్) : ఈత సరదా ఓ ఇంట కన్నీటి విషాదాన్ని మిగిల్చింది ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా ఉంటాడని అనుకుంటే సముద్ర కెరటాలకు బలై ఆ కుంటుంబంలో విషాదాన్ని నింపిన ఘటన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసికుంది. పోలీసులు తెలిపిన వివరాలమేరకు మహా విశాఖ 5వ వార్డ్ పరిధి మధురవాడ టైలర్స్ కాలనిలో కుటుంబంతో పాటు కలిసి ఉంటున్న రామపాత్రుని చరణ్ 15 ఇటీవలే పదవ తరగతి పరీక్షలు రాసారని, తన మిత్రులతో కలిసి శనివారం సరదాగా ఈతకని మధురవాడ ఐటి హిల్స్ సమీపంలో ఉన్న బీచ్లో దిగి మృతి చెందినట్లు తెలిపారు, కమ్యూనిటీ గార్డ్స్ సహాయంతో బాలుడు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమ్మితం కెజిఎచ్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పీఎంపాలెం సిఐ వై.రామకృష్ణ తెలిపారు.

# కొవ్వాడ సర్పంచిని సత్కరించిన మాజీ ఎంపీటీసీ



కాకినాడ రూరల్.... కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామ సర్పంచ్ శ్రీమతి కోటిపల్లి ఉమా సతీష్ నీ కాకినాడ జిల్లాలో ఉత్తమ పంచాయతీగా అవార్డు అందుకున్న సందర్భంగా తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము వారిని సత్కరించారు. కాకినాడ రూరల్ ఎంపీడీవో, విస్తరణ అధికారి, గ్రామపంచాయతీ పాలకవర్గము మరియు కార్యదర్శి కి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# పాక్, చైనా మినహా.. అన్ని దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగిస్తుంది

కోసం భారత్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. చిన్న దేశాల పట్ల ఉదార స్వభావాన్ని కలిగి ఉంటుంది. కొవిడ్ సంక్షోభంలోనూ అప్పుల ఒత్తిడి ఉన్నా భారత్ ఇతర దేశాలకు (శ్రీలంక) సహకరించింది. కానీ, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్ వంటి దేశంతో ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించడం కష్టం. సరిహద్దు నిర్వహణ ఒప్పందాలను ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడే చైనాతో కూడా భారత్ సన్నిహిత సంబంధాలు కొనసాగించలేదు" అని జైశంకర్ పేర్కొన్నారు.

భారత్, డొమినికన్ రిపబ్లిక్ ఇరు దేశాలు ఉమ్మడి ఆర్థిక, వాణిజ్య సహకార యంత్రాంగం (JETCO)పై చర్చలు జరిపాయి. ఈ సందర్భంగా మాట్లాడిన జై శంకర్ లాటిన్ అమెరికా దేశాలతో భారత్ వాణిజ్యం 50 బిలియన్ల డాలర్లకు చేరువలో ఉందని తెలిపారు. భారత్, డొమినికన్ రిపబ్లిక్ మధ్య వాణిజ్య టర్నోవర్ సుమారు ఒక బిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు.

# జగనన్న హౌసింగ్ పనులను వేగవంతం చేయాలి

తక్కువ సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించి అందజేయాలని అన్నారు. రానున్న రెండు నెలల కాలం ఇళ్ల నిర్మాణానికి చాలా అనుకూలమైన సమయమని వర్షాకాలం ప్రారంభం కాకముందే వీలైనంతవరకు మేజర్ పనులు పూర్తిచేయాలని అన్నారు . భారీ వర్షాలకు లేఔట్లలో ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తగినంత స్టాక్ చేయాలని అన్నారు. ఎండాకాలం సందర్భంగా అన్ని లేఔట్ లలో నీటి సదుపాయ ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని ఫేజ్-1 గృహాలను లక్ష్యాల ప్రకారం మే 15 వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ తో హౌసింగ్ పి డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నెరవేరనున్న ఉత్తరాంధ్ర ప్రజల కలలు



విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. 2,200 ఎకరాలలో 35 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎయిర్ పోర్టుకు అన్ని రకాల అనుమతులు లభించాయని, నిర్మాణ సంస్థకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుందని అమర్నాథ్ వివరించారు. అలాగే వైజాగ్ టెక్ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 40,000 మందికి ప్రత్యక్షంగా 50 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు. టెక్ పార్కు అందుబాటులోకి వస్తే విశాఖ ఆర్థికంగా ఎంతో ఉన్నతిని సాధిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జూలై నుంచి విశాఖలోనే ఉంటారని మంత్రి అమర్నాథ్ పునరుద్ఘాటించారు.

మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులకు సెల్ఫీలు పిచ్చి పట్టుకుందని, దమ్ముంటే ఆ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూడాలని సవాలు విసిరారు. అభివృద్ధి ఏమాత్రం పట్టని ఆ పార్టీ నాయకులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని, వీలైతే రాష్ట్ర అభివృద్ధికి సలహాలు ఇవ్వాలి.. లేకుంటే మాట్లాడకుండా ఉండడం మంచిదని అవంతి హితవు పలికారు.

# తూర్పులో జగనన్న మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ముగింపు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): విశాఖ తూర్పు నియోజకవర్గంలో జగనన్న మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ గొలగని హరి వెంకటకుమార్,ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు నియోజకవర్గంలో లక్ష గృహాలు ఉండగా సుమారు 86,000 మంది మెగా పీపుల్ సర్వేలో పాల్గొన్నారని సుమారు 60000 మంది మిస్డ్ కాల్ ద్వారా జగనన్నకు మద్దతు తెలిపారని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో విశాఖ తూర్పు నియోజకవర్గాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్లి అప్పారావు, కార్పొరేటర్లు ముచ్చల లక్ష్మి సురేష్, అక్రమాన్ని రోహిణి, గుడ్ల విజయసాయి సత్య రెడ్డి, అప్పారి శ్రీవిద్య గిరిబాబు, ఉమ్మడి స్వాతి దాస్, కెల్లా సునీత సత్యనారాయణ, పల్లా అప్పలకొండ, గేదెల లావణ్య నాగరాజు, వార్డు ఇన్చార్జిలు జగ్గుపల్లి జయ అప్పలరాజు, పీతల గోవింద్, సురడా వెంకటలక్ష్మి దాస్,పల్లా దుర్గారావు, పూకేళ్ళ ధనలక్ష్మి శంకర్, తదితరులు హాజరయ్యారు.

# ఇచ్చిన హామీలను మూడు రోజులలో పూర్తి చేసిన గంకల

- కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పై వార్డు ప్రజలు హర్షం
- మంచి నీటి కోసం తవ్విన్న రోడ్లను తిరిగి సుందరికరించిన గంకల
- ఒక గృహిణిగా స్థానిక సమస్యలు అర్థం చేసుకొని పరిష్కరించే దిశగా గంకల



కంచరపాలెం (విజయభాను న్యూస్): గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ఇచ్చిన హామీలను మూడు రోజులలో పూర్తి చేయడం జరిగిందని 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు. 48వ వార్డు జై భారత్ నగర్,ఇందిరానగర్,శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో గల కొండ వాలు ప్రాంతాలు,చిన్న చిన్న వీదులలో 24ఐ7 మంచి నీటి పనులు కోసం తవ్విన గుంతలు కోసం మరమ్మతులు పనులు నిర్వహణ జరగలేదని వాటి వలన వాహదారులకు,పాదాచారులకు ఇబ్బంది వాతావరణం ఏర్పడుతుందని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పిర్యాదు అందిందని వాటి పై స్పందించి వెంటనే అధికారులతో చర్చించి తక్షణమే పనులు ప్రారంభించి ప్రజలు అవస్థలు తీర్చడం జరిగిందని అన్నారు.గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు.వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల తక్షణమే చర్యలు చేపట్టి అధికారులతో పర్యటన చేయించి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న,గృహిణిగా తమ సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపుతున్నారని గంకల కవిత పై వార్డ్ మహిళలు హర్షం వ్యక్తం చేసి మహిళలు వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## చదువు సంపద ద్వారా
# అసమానతలు పోతాయి

పౌర హక్కుల దినోత్సవం లో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ వెల్లడి




అనకాపల్లి జిల్లా (మాకవరపాలెం) : చదువు ద్వారా సంపద తద్వారా సమాజం లోని అసమానతలను రూపుమాపవచ్చునని మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విజిలెన్స్ ఎండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పల రాజు అధ్యక్షతన బూరుగుపాలెం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని పోడు వ్యవసాయ దారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మురుగు కాలువల విషయమై అధికారులకు గ్రామస్తులు మొర పెట్టుకున్నారు.

తాసిల్దార్ ప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో సమున్నత స్థానం కొరకు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ నుండి ఎస్ఏ రహమాన్, స్థానిక ఆర్ఐ వీఆర్వో వాలంటీర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా లోగో ఆవిష్కరణ




ములగాడ (విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా లోగో ఆవిష్కరణ శనివారం సమన్వయ కర్త ఆడారి ఆనంద్ ఆఫీస్ లో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వెస్ట్ సోషల్ మీడియా సమావేశంలో ఆడారి ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటికి చేరవేయాలని సోషల్ మీడియా వారియర్లకు దశా దిశా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి, విశాఖ డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గోపిరాజు వంకగ, పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్లు మడక శ్రీనివాసరావు, కో కన్వీనర్లు స్పందన బాబురావు సంపత్ కుమార్, కిరణ్ రెడ్డి, వార్డు కన్వీనర్లు హాజరయ్యారు.

## బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం అభినందనీయం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ సేవా దృక్పధంతో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని టి టీ డీ చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి అన్నారు. మన్యాల శ్రీనివాస్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత స్వర్గ రధం ఏర్పాటు చేయడం ప్రశంసిం చదగినదని అన్నారు. ఈ సేవా కార్యక్రమం కి సంబందించి జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు , దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ , ప్రభుత్వ అతిథి గృహం లో వై వి సుబ్బారెడ్డి మన్యాల శ్రీనివాస్ చేస్తున్న కార్యక్రమం కోసం వివరించారు, స్వర్గరథం విషయం ఆయనకు తెలియజేయగానే సుబ్బారెడ్డి మన్యాల శ్రీనివాస్ సేవా గుణాన్ని అభినందించారు...తన సొంత ఖర్చుతో ప్రజా సేవకై ఇంతటి మహత్తరమైన కార్యక్రమం చేపట్టడం వలన ప్రజలకు మరింత చేరువ అవుతారని.., వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో తను చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్నింటిని కూడా బుజం తట్టి అభినం దించారు... రాబోయే రోజుల్లో పార్టీ కై మరింత కష్టపడాలని..., పార్టీ నుండి పెద్దల సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటుంది అని సుబ్బారెడ్డి భరోసా ఇచ్చారు అనంతరం ఈ కార్యక్రమం తాలూకా ఫోటో ఆవిష్కరణ కార్యక్రమాన్ని వై వి సుబ్బారెడ్డి పంచకర్ల రమేష్ బాబు దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , మాజీ శాసనసభ్యులు రెహమాన్ లు పాల్గొన్నారు.

## జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

విశాఖపట్నం :సాంకేతిక విద్య అభ్యసిస్తున్న యువత, ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ అంశాలపై అవగాహన కల్పించుకుని వున్నత అవకాశాలు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో పొందాలని, అందుకు ప్రస్తుతం అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి, జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య నిర్వహణాధికారి సి. హెచ్. సుబ్బిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాత ఐ టి ఐ , కప్పరాడ వద్ద జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రామానికి అధ్యక్షత వహిస్తూ నైపుణ్యం గల మానవ వనరుల కొరత ఉందని, అయితే సాంకేతిక విద్యలైన ఐ టి ఐ, పాలిటెక్నిక్ అభ్యసించిన వారికి ఎటువంటి ఢోకా లేదన్నారు.

## రోణంకి గోపాలకృష్ణకు అభినందనలు



గాజువాక (విజయభాను న్యూస్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు (మండలం) కిముడుపల్లి గ్రామ పంచాయతీ ప్రజల కల నెరవేర్చి బదిలీ పై వెళ్లి పోయినా రొణంకి గోపాల కృష్ణకు కిముడుపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు, ఉద్యోగులు,యువత అందరూ కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. గతంలో రొడ్డు కోసం చాలా మంది అధికారులు కు ఫిర్యాదు చేసినా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. కిముడుపల్లి గ్రామం లో బదిలీ పై వెళ్ళి పొయిన ఐటిడిఎ పిఓ రొణంకి గోపాల కృష్ణ గ్రామం ముడు సార్లు సందర్శించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి,ఎంద్రిక్ పర్వతం అభివృద్ధిచేసి,తారు రొడ్డు మంజూరు చేశారు. దశాబ్దాల కల ఇప్పుడు నెరవేర్చారాని పంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద కొడపల్లి నుండి కిముడుపల్లి వరకు తారు రోడ్డు పనులు ప్రారంభించి ముడు నెలల లో రొడ్డు పనులు పూర్తి చేసారని గుర్తు చేశారు. రోడ్డు కొసం కృషి చెసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిషనల్ డైరెక్టర్ సర్వే సెటిల్ మెంట్స్ శాఖ కమిషనర్ రొణంకి గోపాల కృష్ణకు రొడ్డు కోసం ఉద్యమం చేసినవారికి కొడా సింహాద్రి,కొడా వరహానంధం,గండేరు నిరీక్షణ రావు,బొడ్డ చెట్టి వంశీ,వాలటార్ సిసాలి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ఉద్యోగులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నేడు శశి క్యాంపస్ లో ఐఐటీ, నీట్ విద్యపై అవగాహన సదస్సు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ వి ఎం సీ భీమిలీ జోన్ రెండవ వార్డ్ సంగివలస లో ఉన్న శశి క్యాంపస్ లో 7,8,9,10, 10 ప్లస్ విద్యార్థులకు నేడు అనగా ఆదివారం విద్యార్థినీ,విద్యార్థులు కొరకు ఐఐటీ,నీట్ విద్యపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. ఈ సదస్సులో అనుభవజ్ఞులైన అధ్యాపకులుచే విద్యార్థినీ,విద్యార్థులు కు వారియొక్క తల్లితండ్రులుకు ఐఐటీ,జెఈఈ, నీట్ ల పై సందేహా లను నివృత్తి చేస్తారనీ చెప్పారు. అందువల్ల ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని శశి విద్యా సంస్థలు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ తెలిపారు. వివరాలు కై కళాశాల లో ఉన్న 9705925599, 9705635599 నంబర్లు సంప్రదించాలనీ అన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జనసేన పార్టీ కోసం ఆరా తీసిన నాగబాబు

భీమునిపట్నం., విజయబాను న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు భీమిలి నియోజకవర్గం నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ గురించి ఆరా తీసారనీ 2వ వార్డు జనసేన పార్టీ నాయకులు నీలాపు శంకర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా పార్టీ అభివృద్ధి కోసం జనసేన నాయకులు కష్టపడి పనిచేయాలని అన్నారని నీలాపు శంకర్ రెడ్డి చెప్పారు.

## జగనన్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశేష స్పందన

అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశేష స్పందన లభించిందని ఎలమంచిలి ఎమ్ఎల్ఏ యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు . శనివారం అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ కార్యక్రమంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల, మత వివక్ష చూపకుండా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎక్కువ శాతం ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు . జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుపై సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లకు ప్రజల్లో విశిష్ఠ స్పందనతో పాటు లబ్ది దారులు సంతృప్తి వ్యక్తం చేసారన్నారు. ఈ సర్వేతో ప్రజల్లో వైసిపి ప్రభుత్వంపై, జగనన్న పాలనపై నమ్మకం పెరిగిందని కన్నబాబు రాజు అన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో సుమారు 880 వేల గడపలకు 70 వేల గడపల ప్రజల నుండి జగనన్నే మా భవిష్యత్తు అంటూ మిస్డ్ కాల్స్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికీ వారి అంగీకారంతోనే మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మెన్ యు. సుకుమార వర్మ (తేజ), ఎమ్పిపి కోన సంధ్య లచ్చన్నాయుడు, జెడ్పిటిసి లాలం రాంబాబు, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్, మండల కన్వీనర్ దేశంశెట్టి శంకర రావు, మాజీ ఎమ్పిపి పడిశల శ్రీను , సర్పంచ్లు కూంద్రపు విమలా నాయుడు , సియ్యాద్రి బుజ్జి , లాలం వాణివాసు, కూంద్రపు సత్యారావు , పిన్నమరాజు వాసు , ఎమ్పిటిసి లాలం శ్రీను , శనివాడ జువ్వల నాయుడు , రావి నాగలక్ష్మి శోభనబాబు , తోట వెంకటేశ్, గంగూలి శ్రీను, నాలుగు మండలాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యపానంతో కలిగే దుష్ఫలితాల పై అవగాహన




రాజాం (విజయభాను న్యూస్) : జి ఎమ్ అర్ ఐ టి రాజాం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మునకలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక సేవా శిబిరము లో భాగంగా శనివారం గ్రామంలో ఉచిత స్త్రీల వైద్య శిబిరం, మెగా వైద్య శిబిరం, పొగాకు వాడకం, మద్యపానం వలన కలిగే దుష్ఫలితాల పై అవగాహనా కార్యక్రమం లు నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యముతో నిర్వహించిన ఈ శిబిరాలను గ్రామ సర్పంచి వావిలపల్లి చంద్రశేఖర్రావు ప్రారంభించారు. ఈ శిబిరం లో సుమారు 160 మంది గ్రామ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను పరీక్ష చేయించుకుని వైద్య సేవలు పొందారు. అవసరమ్మైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. స్త్రీల కొరకు యేర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని గ్రామంలోని స్త్రీలు సద్వినియోగము చేసుకున్నారు. కార్యక్రమంలో డా. ప్రశాంతి, డా. హరీష్ లు తమవైద్యసేవలు అందించారు. అనంతరం పొగాకు వాడకం, మద్యపానం వలన కలిగే దుష్ఫలితాల పై అవగాహనా కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు.

ప్రజలందరూ ఇటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె.వి. ఎస్. ప్రసాద్ఆ, 50 మంది ఎన్. ఎస్. ఎస్. వలుంటేర్లు, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, జిల్లా యువజన నాయకులు కడగల నాగరాజు, జెమ్స్ ఆసుపత్రి ప్రతినిధులు అబ్రహం, జె శంకర రావు, ఆశా వర్కర్ల, సచివాలయ సీక్రెతరీ సుధీర్ బాబు, స్రవంతి లక్ష్మి, గ్రామ ప్రజలు, గ్రామ యువత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా

ఎస్పీ దీపిక ఎం.పాటిల్



భోగాపురం : భోగాపురంలో వచ్చేనెల 3న జరగనున్న విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ దీపిక ఎం.పాటిల్ చెప్పారు. బందోబస్తు నిర్వహణపై పోలీసు కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్షించారు. జాతీయ రహదారికి దగ్గరలోనే హెలీప్యాడ్, సభాస్థలం ఉన్నందున వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ పరిశీలనకు, పార్కింగ్ స్థలాల వద్ద ఉండేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని, అధికారులను నియమించాలని చెప్పారు. వీరందరినీ ఉన్నతస్థాయి అధికారి పర్యవేక్షిస్తారని చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని కోరారు. కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక ఎం.పాటిల్, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సభా స్థలాన్ని పరిశీలించారు. ప్రత్యేక గ్యాలరీకి వచ్చే ప్రతి ఒక్కరికీ గుర్తింపు పాసులు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అనధికారికంగా గ్రావెల్ తవ్వుతున్న బడాబాబులు

- అంత అనాదికారమే..! - ఇష్టాను సారంగా గ్రావెల్ తవ్వకాలు..!
- రెచ్చిపోతున్నా గ్రావెల్ మట్టి మాపియా..? - నిబంధనలు ప్రకారం తవ్వుతున్నారా..?




అనంతగిరి విజయభాను న్యూస్, : అయ్యా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అనంతగిరి మండలం లో ఆటవీ శాఖ పని తీరు, మండలంలో భీంపోలు పంచా యతీ గుమ్మకోట పంచాయతీల లో ఘోరంగా,ఉంది అంత అనదికారమే, గ్రావెల్ మట్టి మాఫియా ఇష్టాను సారంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు, తవ్వి తరలిద్దాం ఎవరాపుతారో చూద్దాం అంటున్నా గ్రావెల్ మట్టి మాపియా దారులు, గుమ్మకోట పంచాయతీ భీమవరం రెవిన్యూ లో ప్రభుత్వ భూమిలో పలు చోట్ల గ్రావెల్ మట్టి తవ్వకాలు జోరుగా ఉషారుగా జరుగు తున్నాయి, భీం పోలు పంచాయతీలో ప్రభుత్వ భూమిలో కొండ గుట్టను పిండి చేస్తున్నారు, ప్రతి ప్రవేట్ భూ యజమానులు వెంచర్ వేయడం ప్రభుత్వ భూములు నుండి గ్రావెల్ మట్టి తవ్వి రోడ్లు వేస్తున్నారు,దీనికి పర్యావరణ అనుమతులు, పర్యావరణ అటవీ శాఖ నుంచి, రెవిన్యూ శాఖ నుంచి వెంచర్ పేరుతో జిల్లా అధికారులు కాని మండల అధికారులు కాని అనుమతులు జారిచేసారా, ఎన్ని హేక్టర్ ల విస్తీర్ణంలో ఘనపు మీటర్లు గ్రావెల్ తవ్వాకాలుకు జరపాలని ఉత్తర్వులు అధికారులు ఇచ్చారా, కాలుష్య నియంత్రణ అనుమతులు తీసుకోని ఉన్నారా, మండలం లో పలు చోట్ల లారీలు, ట్రాక్టర్ లు, గ్రావెల్ మట్టి తరలి పోతుంది, పంచాయతీ అధికారులు మొదలు కొని మండల అధికారులు చూసి చూడనట్లు ఉండటం వెనుక రహస్యం ఏమిటి,ప్రభుత్వ భూములు ల్లో నుంచి ఇష్టాను సారంగా తవ్వ కాలు జరపడం జరుగుతుంది, కొంతమంది రైతులు భూములు ల్లో నుంచి రైతుల కు మాయ మాటలు చెప్పి మట్టి గ్రావెల్ తవ్వేస్తున్నారు.

అధికారులు కు తెలిసిన గ్రావెల్ తవ్వకాలు ఆపలేని పరిస్థితి ఉందని సామాన్య ప్రజలు మాట్లాడుతున్నారు. గ్రావెల్ తవ్వకాలు నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖ, ఆటవీ శాఖ, అధికారులు సంయుక్తంగా పరిశీలించి స్థానిక గ్రామ పంచాయతీ అనుమతులు తో, మట్టి గ్రావెల్ తవ్వకాలు జరపాలి ఈ అనుమతులు పట్టించు కోకుండా గ్రావెల్ మాపియా చెలరేగి పోతుంది.

ఈగ్రావెల్ మాఫియాను అరికట్టాలి, దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు,



విజయభాను

## సంపాదకీయం

### సంస్కృతీ వికాసం

మానవజాతి ప్రగతికి ప్రతిబింబం...సంస్కృతి. విభిన్న మతాలు, కులాలు, భాషలు, జీవన విధానాలు, కట్టు, బొట్టు, ఆహార వ్యవహారాలలో కూడిన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్న భారతీయ సంస్కృతి గొప్పది. దేశంలోని భిన్న సంస్కృతులకు కేంద్రంగా, జీవన వైవిధ్యానికి వేదికగా సాంస్కృతిక జీవన విధానంగా...దండలో దారంలా కొనసాగుతున్నది. ఏ దేశ సంస్కృతి అయినా/ ఏనాడూ కాదొక స్థిర బిందువు' అంటాడు తిలక్. వ్యవస్థ పునాదులను పటిష్ట పరచడానికి, దాని ఆధారంగా నూతన వ్యవస్థను రూపకల్పన చేసి భావితరాలకు అందించడానికి నిరంతరంగా సాగే ప్రక్రియ...సంస్కృతి. ఇది ఏదేని సమాజంలోని ప్రజల జీవనశైలికి అద్దం పడుతుంది. ఇది మానవాళికి వున్న అమూల్యమైన, విశిష్టమైన సంపద. ప్రతి ప్రాంతానికీ, ప్రతి దేశానికీ వాటికంటూ విశిష్ట లక్షణాలతో కూడిన సంస్కృతి వుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే...ఒక జాతి జీవన విధానమే సంస్కృతి. సమాజంలో జరిగే సాంప్రదాయిక భావ ప్రసరణ అనేది సంస్కృతికి సంబంధించిన ప్రధానమైన అంశం. అదేవిధంగా... మనం అనుసరిస్తున్న ఆచార వ్యవహారాలు, పండుగలు, కళలు, సాహిత్యం, సంగీతం, శిల్పకళ, మతం, శాస్త్రీయ విజ్ఞానం, జీవనశైలి, జీవితానికి సంబంధించిన సామాజిక దృక్పథం కూడా ఇందులో భాగమే. ఒక జాతి సంస్కృతి అనువంశికంగా సాగుతుంటుంది. దీనినే వారసత్వం అంటారు. 'భారతీయ సాంస్కృతిక వారసత్వం అనేది దేశంలో నిలదొక్కుకోవడానికి వచ్చిన విభిన్న సంస్కృతుల మేళవింపు' అంటారు గాంధీజీ. భారతీయ సంస్కృతి వైవిధ్యభరితమైనది. విభిన్న సంస్కృతుల సంశ్లేషణం. భిన్నత్వంలో ఏకత్వం దీని ప్రధాన లక్షణం. కాల గమనంలో ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా... తొణకకుండా నిరంతరాయంగా కొనసాగుతుంటుంది.

సంస్కృతికి అర్థం విస్తృతమైనది... సమగ్రమైనది. ఒక లెక్క ప్రకారం...దీనికి రెండు వందల నిర్వచనాలు వున్నాయి. 'ప్రపంచంలో రెండు విభిన్న సంస్కృతులు వున్నాయి. ఒకటి సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ సంస్కృతి, రెండోది సోషలిస్టు సంస్కృతి' అంటారు మక్సీం గోర్కీ. 'పెట్టుబడిదారీ వ్యవస్థలో సంస్కృతి అంతర్జాతీయ సరుకుగా మారిపోయింది' అంటారు జయతీ ఘోష్. 'హిందూ దేశ ఏర్పాటుకు సంబంధించిన మతతత్వ పథకానికి అనుగుణంగా సుసంపన్న సంస్కృతి వైవిధ్యాన్ని మతతత్వం హైజాక్ చేస్తున్నది. దానితోపాటుగా చరిత్రను కుదించి వక్రీకరిస్తున్నారు' అంటారు ప్రొఫెసర్ ఫణిక్కర్. దేశంలోని కీలకమైన సాంస్కృతిక, మేధో సంస్థలన్నిటినీ కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాదులతో నింపుతూ... ప్రస్తుత పాలకులు దేశాన్ని మతోన్మాదం వైపునకు నడిపిస్తున్నారు. ఆహారం, ఆహార్యం, భాష...అన్నిటిపైనా ఆంక్షలు, వక్రీకరణలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. చారిత్రక ఆనవాళ్లను చెరిపేస్తూ...అసలైన భారతీయ సంస్కృతికి, సాంస్కృతిక వికాసానికి కొత్త అర్థాలను చెబుతున్నారు. 'కాశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలే దీనికి ఉదాహరణ. సంస్కృతిని సరుకుగా మార్చుతూ...సామ్రాజ్యవాదానికి మతం తోడైతే ఎంత ప్రమాదమో సంఘ్పరివార్ రుజువు చేస్తోంది. ఒక దేశం, ఒక మతం, ఒకే సంస్కృతి వంటి తప్పుడు సూత్రీకరణలు చేస్తున్నారు. మన దేశంలో సంస్కృతి అంటే-'కులం లేదా వర్ణాశ్రమ ధర్మాలే' అనే ప్రచారం బాగా జరుగుతోంది. స్థూలంగా చెప్పాలంటే...మన జీవన విధానంలోని తినే తిండి దగ్గర నుంచి మాట్లాడే భాష, వేసుకునే బట్టలు, పాడే పాటలు, ఆడే ఆటలు, మన ఉత్పత్తి విధానం వరకూ సంస్కృతిలో భాగమే. బహుళ భాషలు, అనేక జాతులున్న సమాజంలో ఒక్కటే సంస్కృతి ఎన్నటికీ వుండదు. ఇక్కడ భిన్నజాతులు, విభిన్న సంస్కృతులు ఎప్పుడూ వుంటాయి. అవి కలిసిమెలిసి వుండాలి.

సంస్కృతికి బాహ్యరూపం నాగరికత. దీనికి మూలం- భూమి, శ్రమ. శ్రమపై ఆధారపడిన సాంస్కృతిక విశేషాలను, దేశీయమైన సామాజిక విశిష్టతలను, విభిన్న కులాలు, మాతాల సాంస్కృతిక వారసత్వాన్ని పదిలంగా కాపాడుకోవాలి. సంస్కృతీ వికాసంలో ఇది కీలకమైనది. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా వుంది. 'మతం వేరైతేను యేమోయి?/ మనసులొకటై మనుషులుంటే' అనే గురజాడ లౌకిక భావజాల స్ఫూర్తిని దేశమంతా నినదించాలి.

## ఉపాధి దినసరి వేతనం పెంపు కావాలి

శ్రీకాకుళం, : జిల్లాలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల కూలీల దినసరి వేతనం పెంపుదల కావాలని, లేనిచో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ హెచ్చరించారు. ప్రస్తుతం రూ.234/- లుగా ఉన్న దినసరి సగటు వేతనం రూ.272/- లుగా ఉండాలని ఆకాక్షించారు. దినసరి వేతనంలో పురోగతి ఉండాలని పలుమార్లు ఆదేశించినప్పటికి నిర్లిప్తత కనబరిచిన ఎల్.ఎన్. పేట, వి.కొత్తూరు, సరుబుజ్జిలి మండలాల ఏపిఓ,ఏసిలకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. మరో పక్షం రోజుల్లో వెనుకంజలో ఉన్న మండలాలతో సమీక్షిస్తామని, అప్పటికి ప్రగతిని కనబరచకపోతే విధుల నుండి తొలగిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధిహామీ, అమృత్, మొక్కల పెంపకం తదితర అంశాలపై ఏపిఓ,ఏసి, ఎఫ్.పి.ఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని, పనులకు, నిధులకు కొదవలేదని, అయినప్పటికీ దినసరి వేతనం పెంపు కాకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో గరిష్ట దినసరి వేతనం రూ.189/-లు కాగా, సగటు వేతనం రూ.234/-లుగా ఉందన్నారు. దినసరి వేతనం రూ.272/-లు వరకు చెల్లించే అవకాశం ఉన్నందున, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.

# పేదల ఇళ్లకు రూ.15,810 కోట్లు

- ఇక ప్రతి శనివారం హౌసింగ్ డే
- మే 9 నుంచి 'జగనన్నకు చెబుదాం
- దొంగలించబడ్డ ఫోన్లు రికవరీ లో అద్భుత ప్రగతి
- నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ-2023 తో ఇండియా స్వయం సమృద్ధి
- ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



అమరావతి(విజయభాను న్యూస్): 'పేదలందరికీ ఇళ్లు' కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది రూ. 15,810 కోట్లు ఖర్చు చేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలను వెల్లడించారు. పేదల ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది రూ.10,203 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఈ మేరకు ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించనున్నట్లు సీఎం జగన్ వెల్లడించారని అన్నారు. పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

**మే 9 నుంచి 'జగనన్నకు చెబుదాం'....**

ప్రభుత్వ సేవల్లో సమస్యలు, సలహాలను నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేయటానికి మే 9 నుంచి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజలతో నేరుగా ఫోన్ లైన్ లో మాట్లాడే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సేవల్లో సమస్యలు, సలహాలను ప్రజలు నేరుగా తెలియజేయవచ్చని అన్నారు. గ్రీవెన్స్ లు నమోదు కోసం 1902 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**దొంగలించబడ్డ ఫోన్లు రికవరీ లో అద్భుత ప్రగతి....**

దొంగలించబడ్డ ఫోన్ల రికవరీలో ఏపీ పోలీస్ 100 గణనీయమైన ప్రగతి సాధించిదని ఎంఎంటీఎస్ (మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం) టెక్నాలజీ ఉపయోగించి వేల సంఖ్యలో దొంగలించబడ్డ ఫోన్లు రికవరీ చేయడం ప్రశంసనీయమని విజయసాయి రెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని అన్నారు.

**నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ-2023 తో ఇండియా స్వయం సమృద్ధి....**

కేంద్ర మంత్రి వర్గం నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ-2023 ని ఆమోదించిన అనంతరం ఇండియా వైద్య పరికరాల రంగంలో త్వరితగతిన స్వయం సమృద్ధి సాధిస్తుందని విజయసాయి రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశీయంగా హెల్త్ కేర్ అవసరాలు తీర్చడంతో పాటు ఇతర దేశాల హెల్త్ కేర్ అవసరాలను తీర్చగల సత్తా భారతదేశానికి ఉందని అన్నారు. నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ-2023 ద్వారా భారతదేశం ప్రస్తుతం ఉన్న 11 బిలియన్ల యూఎస్ డాలర్ల నుంచి 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేరుకోగలదని అంచనా వేశారు. పాలసీ ఆమోదిస్తే వైద్య పరికరాల రంగంలో కొత్త పరిశ్రమలు ఏర్పడతాయని, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు. అన్ని రకాల మెడికల్ పరికరాలు ఇండియాలోనే తయారవుతాయని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది ఆయన అన్నారు.

# సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి

ఇరోతి అప్పలనాయుడు వర్ధంతి సందర్భంగా వివేకానంద ఆశ్రమంలో అన్నదానం.వస్త్రదానం



వన్ టౌన్ (విజయభాను న్యూస్): సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అటువంటి తరుణంలోనే ఎవరికైనా ఆత్మసంతృప్తి సాధ్యమని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. వివేకానంద అనాధ, వృద్ధుల ఆశ్రమంలో శనివారం ఇరోతి అప్పలనాయుడు నాల్గవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు చేతులమీదుగా అన్నదానం , వస్త్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ వివేకానంద సంస్థకి

ప్రతియేటా తాను తన వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు , అనాధలు అనే అనే భావన లేకుండా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఉండే మాదిరిగానే భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు ఈశ్వరరావు, శశీ, గంగాధర్ , బాలకోటి తదితరులు చేతులమీదుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సంస్థ సభ్యులు . ప్రార్థనలు చేపట్టారు.

# శభాష్ పశ్చిమనియోజకవర్గ వైకాపా సమన్వయకర్త "ఆడారి ఆనంద్"

**-బాధిత దళితునికి అండగా ఆడారి ఆనంద్ -హర్షం వ్యక్తం చేసిన దళితసంఘాలు స్థానికులు**



ములగాడ(విజయభాను న్యూస్): వర్గపోరును లబ్ధికోసం వాడుకొని, రాజకీయంచేసి పదవులు పొందే నాయకులున్న ఈ రోజులలో వాటిని పక్కనపెట్టి, స్థానిక కార్పోరేటర్, సచివాలయం సిబ్బంది నిర్వాహకంతో రోడ్డున పడ్డ బాధిత దళితుడు ములగాడ కనకరాజుకు బాసటగా నిలిచి, కోల్పోయిన దుకాణాన్ని తన సొంతనిధులతో పునర్నిర్మాణం చేపట్టి అందజేసిన పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్కు దళిత, ప్రజాసంఘాలు, స్థానికులు హర్షం వ్యక్తంచేసి అభినందనలను తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 60వ వార్డు గుల్లలపాలెం మహాత్మాగాంధీ మార్కెట్ సముదాయం సమీపం చింతచెట్టు క్రింద దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని గత 30సం.లుగా బ్యాగులు కుట్టుకుంటూ జీవనోపాది పొందుతున్న దళితుడు ములగాడ కనకరాజు దుకాణాన్ని అకారణంగా జీవీయంసీ సిబ్బంది,సచివాలయం కార్యదర్శి అయోషా సమక్షంలో గతనెలలో కూల్చిన సంఘటన తెలిసిందే. ఈ ఘటనలో స్థానిక అధికారపార్టీ కార్పోరేటర్ హస్తం ఉందని ప్రచారం గుప్పుమంది. బాధితుని తరుపున దళిత సంఘాలు ధర్నాలు, నిరసనలు భారీ ఎత్తున చేపట్టారు. బాధితుడు స్థానిక పోలీసులకు, జీవియంసీ జెడ్సీకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతోపాటు, నగరంలోని పత్రికా సమావేశం ఏర్పాటు చేసి జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం చేయమని వేడుకున్నాడు. దీనిపై స్పందించిన వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ చొరవతీసుకొని బాధితుడుకు అండగా నిలిచి సొంత నిధులతో హకర్జోన్లో దుకాణాన్ని పునర్నిర్మించి బ్యాగులు కుట్టుకుంటూ ఉపాదిపొందేవిధంగా తగిన ఏర్పాట్లు చేసి దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాను ప్రజల మనిషినని,రాజకీయాలకన్నా ప్రజాభిమానానికే పెద్ద పీట వేస్తానని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్ఫూర్తితో నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలవారికి బాసటగా నిలుస్తూ ఆడారి తులసీరావు ట్రస్టుద్వారా సేవలను అందిస్తున్నానని, ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆడారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పూండి మల్లేశ్, కొల్లి నూకరెడ్డి,స్పందన బాబురావు, దళిత సంఘనాయకులు సైదా సుదర్శన్, కాకరరమణ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**ఆడారిపై ఆరోపణలు తగవు..........-దళిత నేతలు**

ఒక పత్రికలో ఈ ఘటనపై పశ్చిమనియోజకవర్గం సమసన్వయకర్త ఆడారి ఆనంద్పై తప్పుడు కథనం వెలువడడం తగదని దళిత నేతలు ఆవేదనలను వ్యక్తం చేసారు. ఉన్నచోటే దళితునికి అవకాశం కల్పించారని దానిపై పెడఅర్థాలు వచ్చేవిధంగా కథనం రాయడం దారుణమన్నారు. అయితే పత్రికలో వచ్చిన కథనంపై పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఆదే పత్రికలో స్థానిక కార్పోరేటర్ పై వ్యతిరేక కథనాలు రావడం,దీనిని సద్దుమనిగేందుకు రాయబారాల్లో భాగంగా కొంతసమర్పించుకోవాలని డిమాండ్ రావడం,దానికి కార్పోరేటర్ ససేమిరి అన్నారనే వాదన బలంగా వినిపించింది. అయితే ఇప్పుడు వెలువడిన కథనంవెనుక కార్పోరేటర్ హస్తం ఉందని ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే దీనిని లైట్ గా తీసుకుంటే రానున్న ఎన్నికలలో ఆడారికి గడ్డు సమస్య వచ్చే అవకాశం ఉందనేది రాజకీయవిశ్లేషకుల వాదన దీనిపై సమగ్ర దృష్టి పెట్టాలని ఆ కార్పోరేటర్ కు ముకుతాడు వెయ్యాలనే వాదన బలంగా వినిపిస్తుంది.



## సినీ నిర్మాత పీలా తిలక్ కు కళా తపస్వి పురస్కారం ప్రదానం

విశ్వనాధునికి స్వరాభిషేకం




ద్వారకానగర్ (విజయభాను న్యూస్): మెలోడీ క్రియేటర్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంధాలయంలో కళా తపస్వి కె. విశ్వనాథ్ కు స్వరాభిషేకం పేరిట సినీ సంగీత విభావరి జరిగింది. ప్రముఖ సినీ నటుడు ఎస్కె మిశ్రో, పౌర గ్రంధాలయ కార్యదర్శి ముఖ్య అతిధులుగా హాజరై సినీ నిర్మాత పీలా నీల తిలక్ ను కళా తపస్వి బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఏ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరిలో సి.హెచ్.వి సత్యనారాయణ, నిషిత పాడిన గోవుల్ళు తెల్లన్న, ఎమ్మెస్ మాధవ్, ఎన్.రాజేశ్వరి పాడిన పారా హుషార్, కదలి, జ్యోతి పాడిన శివ పూజకు, ప్రభాకర్, సాత్విక పాడిన రావమ్మా మహా లక్ష్మీ, కె.వీ.సురేష్, నీహారిక పాడిన ఘల్లు ఘల్లు ఘల్లు, పుండరీ కుమార్, లక్ష్మీ సాత్విక పాడిన చుక్కలతో చెప్పాలని, శ్రీనివాస్, సాత్విక పాడిన కొత్తగా రెక్కలొచ్చినా వంటి కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన గీతాలు ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో విశాఖ సంగీత సంస్థల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, విశాఖ సిటీజన్ ఫారం అధ్యక్షులు డా. బి.ఎం నాయుడు, కళా సంస్థల ప్రతినిధులు పెంటకోట వెంకటరావు, చెన్నా తిరుమలరావు, ఎంవీ రాజశేఖర్, సన్ మూర్తి, మాల్యాద్రి, ఉషా చీరాల, తిలక్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మనుషుల ఆరోగ్యానికే కాదు పశువుల ఆరోగ్యానికి సైతం భద్రత, భరోసాల

**- ప్రపంచ పశువైద్య దినోత్సవం-2023 సందర్భంగా ఏపీ మత్స్య, పశు సంవర్ధక మరియు డెయిరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**




విజయవాడ(విజయభాను న్యూస్) : మనుషుల ఆరోగ్యానికే కాదు పశువుల ఆరోగ్యానికి సైతం భద్రత, భరోసా కల్పిస్తూ తద్వారా పాడిరైతులకు, పశువుల పెంపకందార్లకు మేలుచేస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మక కార్యక్రమాలు ప్రవేశపెట్టారని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వెల్లడించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం-2023 సందర్భంగా రాష్ట్రంలోని గొర్రెలు, మేకల పెంపకందారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి లైవ్ స్టాక్ మిషన్ ద్వారా శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల యాజమాన్యంపై శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పశు సంవర్ధక శాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం-2023 సందర్భంగా "పశువైద్య వృత్తిలో వైవిధ్యం, సమానత్వం, సమగ్రతను ప్రోత్సహించడం" అనే థీమ్ పై ఆయన సుదీర్ఘంగా చర్చించి విలువైన సలహాలు, సూచనలు అందించారు. నాలుగేళ్ల పశు సంవర్ధక శాఖ సాధించిన పురోగతిని, సాధించాల్సిన ప్రగతిని, లక్ష్యాలను మంత్రి క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఉద్దేశించి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ నోరులేని మూగజీవాలకు సేవ చేయడం దేవుడిచ్చిన అదృష్టంగా భావించాలని సూచించారు. జీవాల సేవలో తరిస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి పేరుపేరునా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశంలోని ప్రగతి ఆ దేశంలో ఉన్న పశువుల ఆరోగ్యస్థితిని బట్టి చెప్పవచ్చున్న మహాత్మాగాంధీజీ స్ఫూర్తితో పనిచేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డా.వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ ద్వారా పశువులకు కూడా అంబులెన్స్ సేవలు తీసుకొచ్చామని మంత్రి అన్నారు. మూగ జీవాలు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు 1962 నంబర్ కు కాల్ చేస్తే సత్వరమే పశువుల అంబులెన్స్ లు పశువు ఉన్న ప్రాంతానికి వెళ్లి వైద్య సేవలందించడం గొప్ప సంస్కరణ అన్నారు. పాడి పశువులతో పాటు గొర్రెలు, మేకలు వంటి జంతువులకు అత్యవసరమైన, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మందులతో పాటు పశువులను అంబులెన్స్ వాహనంలోకి ఎక్కించేందుకు వీలుగా హైడ్రాలిక్ సౌకర్యం ఏర్పాటుచేశామన్నారు. అవసరమైన పరిస్థితుల్లో దగ్గర్లోని ఏరియా పశువైద్యశాలకు పశువులను తరలించి సరైన వైద్యం అందించడం ద్వారా వాటిని ప్రాణాపాయం నుంచి రక్షించడం జరుగుతుందన్నారు. పశు పోషకులకు ఫోన్ కాల్ ద్వారా అందించే గౌరవాన్ని ప్రత్యక్షంగా పరీక్షించానని తన అనుభవాన్ని చెబుతూ మంత్రి సీదిరి అప్పలరాజు 1962 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ సిబ్బంది పనితీరును వివరిస్తూ అభినందించారు.

# జగనన్నే మా భవిష్యత్తు కు మంచి స్పందన



సంతకవిటి జేసీఎస్ కన్వీనర్ రమేష్ నాయుడుని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

రాజాం (విజయభాను న్యూస్) : ఏప్రిల్ 7 నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంకు మంచి స్పందన వచ్చిందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శనివారం రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో మెగా పీపుల్స్ సర్వే ప్రారంభించబడిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందులో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సంప్రదించి ప్రజల కోసం పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తారనే అంశంపై కోటి 45లక్షల కుటుంబాలును సందర్శించారని తెలిపారు. కోటి పది లక్షల మంది నుంచి పీపుల్స్ సర్వే మిస్ట్ కాల్స్ వచ్చాయని అన్నారు. ఇది జగనన్న ప్రభుత్వానికి ప్రజలు చూపిన చారిత్రాత్మక మద్దతని కొనియాడారు. రాజాం నియోజకవర్గం లో 88775 ఇల్లు ఉండగా అందులో 72953 ఇళ్లను సందర్శిం చగా అందులో 49033 మిస్డ్ కాల్స్ వచ్చాయని తెలిపారు. రాజాం పట్టణంతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల జేసీఎస్ కన్వీనర్లును సత్క రించారు.

ఈ సమావేశంలో...

జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ మోహన్ రావు, వైఎస్ఆర్సీపీ కన్వీనర్లు పాల వలస శ్రీనివాసరావు, లావేటి రాజ గోపాల నాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, కరణం సుదర్శన రావు, వావిలపల్లి జగన్మోహనరావు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, రేగిడి వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## కాశీ గంగా పుష్కరాలు పూజలో

# బీజేపి ఎంపీ జీవీఎల్ మైథిలి కేఎన్ఆర్ దంపతులు



గాజువాక (విజయభాను న్యూస్) : వారనాసి కాశీ గంగా పుష్కరాల సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం జరిగిన ప్రత్యేక పూజలలో పంచామృతాలతో మహా శివునికి అభిషేకం కార్యక్రమంలో బీజేపీ ఎంపి రాజ్యసభ జీవీఎల్ నరసింహారావు మైథిలి దంపతులు వీరితో పాటు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు ,బీజేపి గాజువాక ఉక్కునగరం మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు రాజశేఖర్ చిరు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ గంగ పుష్కరాలు సందర్భంగ శనివారం సాయంత్రం 5.30 నుండి మానససరోవర్ గాట్ వద్ద ఎంపి జీవీఎల్ నరసింహారావు సారథ్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ,గంగాహారతి, ప్రముఖ ఆత్యాత్మిక గురు బ్రహ్మశ్రీ సామవేద షన్ముక శర్మ ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం దేశ ప్రదాని నరేంద్ర మోదీ సొంత పార్లమెంటు నియోజకవర్గం వారణాసి కావడంతో ఎంపి జీవీఎల్ నరసింహారావు చొరవతో తెలుగు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారని అన్నారు. కోట్లాది మంది భక్తులు టీవీ ద్వారా వీక్షించారని కేఎన్ఆర్ అన్నారు. శ్రీ కాశీ తెలుగు సమితి నిర్వహణ కమిటీలో తమకు సమన్వయకర్తగా గూటూరు శంకరరావు నాగేశ్వరరావులకు సహసమన్వయ కర్తలుగా అవకాశం కల్పించిన ఎంపి, శ్రీ కాశి తెలుగు సమితి గంగా పుష్కరాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ నరసింహారావుకు ఈ సందర్భంగ ప్రత్యేఖమైన ధన్యవాదాలు తెలిపారు.

# చివరి దశకు చేరుకున్న

# పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి క్రికెట్ టోర్నీ

**- సెమిస్ కు చేరిన నాలుగు జట్లు - ఆదివారం రెండు సెమి ఫైనల్ మ్యాచ్ లు**

**- గెలుపొందిన జట్లు ఫైనల్ కు**





అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు గిరిజనుల ఆరాధ్యదైవం పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి జాతర ఉత్సవాల సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న 35వ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో రాష్ట్ర నలుమూలల నుండి 76 క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీలో పోటీలు గత 29రోజులుగా దిగ్విజయంగా కొనసాగింది. ఈ టోర్నమెంట్లో క్వార్టర్స్ ఫైనల్ లో తలపడిన ఎనిమిది జట్లలో నాలుగు జట్లు సెమి ఫైనల్ కు చేరుకున్నాయి. సెమీఫైనల్ మ్యాచ్ లు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 30న తలపడనున్నాయి. ఆదివారం ఉదయం దుమ్మాపుట్టు, తగరపువలస జట్ల మధ్య తొలి సెమీఫైనల్ మ్యాచ్, సీనియర్ సిటిజన్స్, కేవీఆర్ లాడ్జ్ జట్ల తలపడనున్నాయి. ఈ సెమిస్ లో గెలుపొందిన జట్లు ఫైనల్ పోటీలకు అర్హత సాధిస్తారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విన్నర్, రన్నర్స్ ట్రోఫీలను అందిస్తుండగా, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు నగదు, రెండో బహుమతిగా ఎస్వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ కుర్రబోయిన సింహాచలం రూ. 50 వేల రూపాయలు నగదు మూడో బహుమతిగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తడబారీ సురేష్ కుమార్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ జంపరంగి లిల్లి అందజేస్తున్నారు. ఇవే కాకుండా టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు, క్రీడాకారులకు షీల్డ్, నగదుఅందజేయనున్నారు. ఈ టోర్నీ దిగ్విజయంగా నిర్వహిస్తున్న వారు.తాంగుల మహేష్, కొంటా దుర్గారావు, అగతంబిటి రాజారావు, దూసురు, సతీష్, పిట్ట నరేష్, మా గ్రౌండ్ బాయ్స్, నాని, దేవదాస్, ప్రసాద్, సూరి, ప్రసాద్, దనియలు.

# చోడవరం నియోజకవర్గంలో అనకాపల్లి ఎంపీ, ప్రభుత్వ విప్పు సుడిగాలి పర్యటన

## - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



అద్దూరులో సామాజిక భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ



ఎంపీ సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని సత్కరిస్తున్న వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు తదితరులు.

చోడవరం( విజయ భాను న్యూస్)- చోడవరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనకాపల్లి ఎంపీ కాంద్రేగుల వెంకట సత్యవతి, విష్ణుమూర్తి, ప్రభుత్వ విప్, అనకాపల్లి వైసీపీ జిల్లా అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపేట మండలం తో పాటు, చోడవరం మండలంలోని అద్దూరు, గంధవరం, గోవాడ, అంబెరుపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాలలో ఎంపీ నిధులతో నిర్మాణం చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. కాగా అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన ఎంపీ వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, ప్రభుత్వ విప్పు ధర్మ శ్రీ ని ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ సత్కరించారు. అద్దూరులో వైసీపీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు సాలువ, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు ,ఎంపీపీ గాడి కాసు, మండల పార్టీ అధ్యక్షులు డివిఆర్, వైస్ ఎంపీపీ లు బుద్ధ గంగరాజు, బి. ఈశ్వరరావు, చందు రాంబాబు, జబర్దస్త్ అర్జున్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే సభ ఏర్పాట్లు పరిశీలన



గాజువాక (విజయభాను న్యూస్) : పాత గాజువాక లంక గ్రౌండ్ వద్ద మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర టిఎన్టియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న మేడే సభ ఏర్పాట్లను విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాతిశీలించి తగు సూచనలను చేసారు. కార్మికులందరూ పాల్గొని మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. పల్లా వెంట రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87వ కార్పొరేటర్ బోండా జగన్, జీవీఎంసీ 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర టి ఎన్ టి సి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్, జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి, కోరాయి నాగార్జునరావు, స్టీల్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి,జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి గొలగని వెంకన్న, 70వ వార్డు అధ్యక్షులు కోయిలాడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాలు స్థలం కేటాయింపా...!

**- ఏ అర్హతతో స్థలం కేటాయించారో జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలి**

**- ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేసాము కానీ భూ కబ్జా ఎమ్మెల్యేగా భాగ్యలక్ష్మినే చూస్తున్నాం**

**- సాగు చేసే రైతులకు పత్రాలు లేకపోతే ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది తప్ప కార్యాలయాలకు ధర దత్తం చేయడానికి కాదు**

**- నిర్మాణం నిలుపుదల చేసి భూమిని వెనక్కి తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తాం**

**- కబ్జాకు గురైన రెండు ఎకరాల భూసమస్యను మా అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా - టిడిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**





అల్లూరి జిల్లా.విజయభాను. న్యూస్. పాడేరు.. : వైసిపి కార్యాలయం పేరిట రైతులు సాగు చేస్తున్న రెండు ఎకరాల భూమిని స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కబ్జా చేయడం చాలా విడ్డూరంగా ఉందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడేరు మండలం చింతల వీధి పంచాయతీ నడిమీవీధి గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్న సర్వే నంబర్ 151 భూమిని బలవంతకారంగా లాక్కొని వైసిపి పార్టీ కార్యాలయం పేరుట కబ్జా చేయడం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేస్తాం కానీ ఇంతటి భూకబ్జా ఎమ్మెల్యేగా నేను ఎవరిని చూడలేదని ఆమె అన్నారు. ఈ రెండు ఎకరాల భూమిని వైసిపి కార్యాలయానికి ఏ అర్హతతో ఇచ్చారో జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉందని ఆమె అన్నారు. మొన్నటి వరకు విశాఖపట్నం ఋషికొండనే చూసాం అనుకుంటే ఈ మైదాన ప్రాంతంలో కూడా మినీ ఋషికొండ లాగా గుండు కొట్టేసి ఆక్రమణ చేసి విచ్చలవిడిగా నిర్మాణాలు సాగిస్తున్నారు. ఏ పద్ధతి ప్రకారంగా పార్టీ కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయింపబడుతుందో తన చరిత్రలో ఏనాడు చూడలేదని ఆమె మండిపడ్డారు. గతంలో పని చేసినటువంటి ఎమ్మెల్యేలకు ఎంపీలకు గాను సరైన నివాస గృహాలే లేనప్పటికీ వీరు పదవి కాలం కూడా ముగియకముందే బహుళ అంతస్తులు నిర్మించడంమే కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా కబ్జాలు చేస్తూ ఎకరాలు ఎకరాలు కార్యాలయాల పేరిట దగా చేస్తూ ఉంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రజల పక్షాన నిలబడి నేను సైతం ఉద్యమాలకు ఊపిరి పోసి సమస్య పరిష్కారమాయేంతవరకు దశాల వారీగా ఉద్యమాలు చేపట్టి ఈ దగా కోరు భూ కబ్జాదారుల భరతం పడతానని ఆమె హెచ్చరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఎవరైనా ఇల్లు కట్టుకుంటాము మహాప్రభో అని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాలు అరిగిపోయేలా ప్రదక్షిణాలు చేసిన కన్నెత్తి చూడని అధికారులు రెండు సెంట్లు స్థలం కేటాయించడానికి అనేక రకాల సరతులు నియమా నిబంధనలు పెట్టే అధికారులు నేడు ఏ అధికారంతో వైసిపి పార్టీ కార్యాలయం నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ భూకబ్జాకు కారకులైన ప్రభుత్వ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు సంబంధిత అధికారులందరుపై త్వరలోనే చర్యలు చేపట్టే విధంగా వివరాలు సేకరిస్తున్నామని ఎవరిని ఊరకే విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఆమె ధ్వజమెత్తారు. ఈ స్థలం గ్రామానికి చివరలో ఉంది కదా ఎవరు దృష్టి ఇటు వైపు ఉండదని మరల నిర్మాణాలు చేపడితే ఇక్కడ ప్రజలందరితోపాటు నిర్మాణ స్థలానికి చేరుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ భూ సమస్యపై మా అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పై స్థాయిలో కూడా పోరాటం సాగిస్తామని ఆమె అన్నారు. ఆమె వెంట రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ తదితరులున్నారు.

# రేపు కృష్ణా కాలనీకొండపై ఉన్న దేవాలయంలో

# స్వామి కళ్యాణ మహోత్సవం

భీమునిపట్నం, విజయబాను న్యూస్ : వైశాఖ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని సోమవారం(మే 1)న భీమిలి,కృష్ణా కాలనీ కొండపై వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆరోజు సాయంత్రం 6.30 కు కళ్యాణ మహోత్సవం జరపబడుననీ కృష్ణా కాలనీ ఆలయ సంక్షేమ సంఘం చెప్పారు. కావున భక్తులు విచ్చేసి స్వామివారి కల్యాణమని తిలకించి తరించగలరని వారు కోరారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు రేపటి నుండి ప్రత్యేక తరగతులు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షలు నందు ఫెయిల్అయిన విద్యార్థులు కు భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మే 1 ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ ప్రత్యేక తరగతులు కు హాజరయి సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు.

## మెగా పీపుల్స్ సర్వే ద్వారా పార్టీ క్యాడర్ లో

# మరింత ఉత్సాహం పెరిగింది

### విజయవంతమైన జగనన్నే మా భవిష్యత్తు

### ఉత్తరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన కె.కె రాజు





సీతమ్మధార/అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన "జగనన్నే మా భవిష్యత్తు" మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమం విజయవంతం అయిన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద నుండి ధర్మానగర్ దివంగత వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా దివంగత వై.యస్ రాజశేఖరరెడ్డి మరియు డా" బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వము చేపడుతున్న మంచి పై జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా మెగా పీపుల్ సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కింద స్థాయి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వేలో పాల్గొనడం జరిగిందని, ప్రతి కుటుంబాల నుంచి అపూర్వమైన స్పందన లభించిందనిఅన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు సంతృప్తి చెందిన కుటంబాలను ఫోన్ నెంబరు మిస్డ్ కాల్ ఇవ్వాలని అభ్యర్థించగా కోటి పది లక్షల మంది కుటుంబాలు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలుపున్నట్లు మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగిందని. ఈ మెగా పీపుల్ సర్వే ద్వారా ప్రజలు తెలియజేస్తున్న మద్దతుతో పార్టీ కేడర్ లో మరింత ఉత్సాహం పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి కడుపులో ఉన్న బిడ్డ దగ్గర నుండి పండు ముసలి వరకు అందరికీ ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు చూరగొన్నారని చెప్పటానికి ఈ మెగా పీపుల్ సర్వే నిర్వచనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి & శ్రీనివాస్,పెద్దిశెట్టి ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,చల్లా రజిని, కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు నీలి రవి,గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,పీలా వెంకటలక్ష్మీ,కె.పి రత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాస్,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,రాష్ట్ర సీనియర్ నాయకులు ఐ హెచ్ ఫరూకి,కిరణ్ రాజు,పేడాడ రమణి కుమారి, యువజన విభాగం నాయకులు యం.సునీల్, ఆళ్ల శివ గణేష్,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి, వెంగలరావు,రాష్ట్ర డైరెక్టర్లు నూకరాజు, రాయుడు శ్రీను,దిడ్డి రమేష్,పైడి శ్రీను,ప్రసాద్,ఆఫ్రోజ్,జే సీ ఎస్ మండల కన్వీనర్లు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం వైయస్సార్ నిరంతరం పరితపించేవారు

- దక్షిణంలోని 30వ వార్డులో దివంగత మహానేత వై.ఎస్.ఆర్ విగ్రహ ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి






విశాఖ దక్షిణం (విజయభాను న్యూస్) : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ మరియు విశాఖపట్నం, అనకాపల్లి మరియు విజయనగరం జిల్లాల వైస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు.

దక్షిణ నియోజకవర్గం పరిధిలో 30 వ వార్డు తాడి వీధి కమ్యూనిటీ హాల్ వద్ద వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, పెంటపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని శనివారం వై వి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం వైయస్సార్ పరితపించేవారన్నారు. ఆయన ఆలోచన నుంచి పుట్టికొచ్చిన ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక పథకాలు ప్రజలకు మేలు చేశాయన్నారు . వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలోనే ఆయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పయనిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు పేరుతో పేదల బ్యాంక్ అకౌంట్లో నేరుగా జమ చేసిన ఘనత వైయస్ జగన్ కి దక్కిందన్నారు. పేదలకు గృహాలు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్నా, భావితరాల భవిష్యత్తు బాగుండాలన్నా రానున్న 2024 ఎన్నికల్లో జగన్ అన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మరియు ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి ని మరల 2024ఎలక్షన్ లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఈ సందర్భంగా అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మహాభారతంలో శ్రీకృష్ణుని వలె నాడు చీకట్లను చీల్చుకుంటూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో అనారోగ్యం పాలైతే ఆపరేషన్ చేయించుకోలేక మంచాలు పడి పేదలు ఉండేవారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి దయవల్ల రాష్ట్రంలో పరిస్థితి మారిందని కార్పొరేట్ హాస్పిటల్లో పేదలు చికిత్స చేయించుకుంటున్నారన్నారు. అలాగే నాడు రాష్ట్రంలో ఎన్నో విప్లవత్మకమైన మార్పులకు నాంది పలికి ప్రజల జీవితంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వెలుగులు నింపారని గుర్తు చేశారు. దివంగత నేత వైయస్సార్ ఆశయాలను ఆలోచనలను ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉనికిపుచ్చుకున్నారన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండు రెండు కల్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలనను అందిస్తున్నారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి, విశాఖ సిటీ వైస్సార్సీపీ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ బాబు, సౌత్ పరిశీలకులు వీసం రామకృష్ణ, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, స్టేట్ రెల్లి క్యాస్ట్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతమరాజు సుధాకర్, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, ఎస్ కె ఎం ఎల్ చైర్మన్ కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, జేసీస్ ఇంచార్జిలు, స్టేట్ మరియు జిల్లా సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు, వైస్సార్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## వీజేఎఫ్ అనధికార కార్యవర్గాన్ని

# తక్షణమే రద్దు చేయాలి

### - సభ్యుల ప్రతినిధి బృందం కలెక్టర్ కు వినతి



మహారాణి పేట (విజయభాను న్యూస్): వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం( వీజేఎఫ్- ప్రెస్ క్లబ్) అనధికార కార్యవర్గాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ శనివారం వీజేఎఫ్ సభ్యుల ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .మల్లికార్జునకు ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనధికార కార్యవర్గం చేపట్టిన సభ్యత్వ రెన్యువల్ ,నూతన సభ్యత్వ నమోదు చెల్లుబాటు కాదని అర్హులైన సభ్యులందరికీ సభ్యత్వ నమోదుకు ఐదుగురితో కూడిన కమిటీని వేసుకోవాలని మెజారిటీ

సభ్యులు భావిస్తున్నారని, అనంతరం అధికారుల సహకారంతో ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకారం అందించాలని కలెక్టర్ ను ప్రతినిధుల బృందం కోరింది. 2015లో జరగాల్సిన కార్యవర్గ ఎన్నికలు కోర్టు ఇంజక్షన్ వల్ల సంవత్సర కాలం నిలిచిపోయాయని ఈ కేసు ఓ పి నెంబర్ 661 /2015 ను 2016 సం.లోనే కోర్టు కొట్టివేసిందని అప్పటినుండి ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేవని కలెక్టర్ తెలిపారు. ఇంకా కేసులు ఉన్నాయంటూ సభ్యులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపూరితంగా గత ఏడేళ్లుగా అనధికారకంగా కార్యవర్గం కొనసాగుతుందని వివరించారు . వీజేఎఫ్ బైలా ప్రకారం రెండేళ్లకు ఒకసారి ఎన్నికలు ,ప్రతి ఏడాది సర్వసభ్య సమావేశం నిర్వహించి కార్యక్రమాలను నివేదిక , జమా ఖర్చుల వివరాలు సభ్యులకు అంద అందజేసి సమావేశం ఆమోదం పొందాలన్నారు. ఈ నిబంధనలను కార్యవర్గం పాటించలేదని కలెక్టర్ కు చెప్పారు. సంస్థకు వస్తున్న ఆదాయం ,డొనేషన్లు వివరాలు సభ్యులు చెప్పకుండా రహస్యంగా ఉంచడంతో పలు అనుమానాలకు తావిస్తుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యపై ఇప్పటికే ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ వేశామని అనివేదిక తమకు చేరిందని తెలిపారు. నివేదిక పరిశీలన అనంతరం చర్యలు చేపడతామని త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. కలెక్టర్ ను కలవడానికి ముందు కలెక్టర్ కార్యాలయం వద్ద కొద్దిసేపు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .అనధికార కార్యవర్గం దిగిపోవాలని, జరుగుతున్న అక్రమాలపై న్యాయ విచారణకుజరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఎన్ వర్మ, బి. రవికాంత్ ,ఎల్ ,జి, నాయుడు ,బంటయ్య, సూర్యం , వాసు, కుర్ర విజయ్ కుమార్, ఈశ్వర్ చౌదరి ,పి. సత్యనారాయణ, జి.ఆనంద్,కీర్తన,బి. ఏ. నాయుడు, హరనాథ్ ,చక్రవర్తి ,నరసింహం,,శ్రీనివాసరావు,కుమార్ ,కిరణ్ ,దొండా రమేష్,ఎస్వీ రమణ ,గౌతమ్ , ఎం .శ్రీహరి ,పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసీపీ నేతల విమర్శలు : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : : అమరావతిలో యుగపురుషుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు వచ్చిన జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శలు చెయ్యడం సిగ్గుచేటని మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటనలో అన్నారు,

ఎన్టీఆర్ అసెంబ్లీ, చరిత్రాత్మక ప్రసంగాలతో కూడిన పుస్తకావిష్కరణ మరియు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా శుక్రవారం నాడు అమరావతి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ డిజిటల్ వరల్డ్ గురించి, ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగానికి ఉన్న భవిష్యత్ ను పరిచయం చెయ్యడం గర్వించదగ్గ విషయం అని ప్రపంచ దేశాల్లో ఐటీ ఉద్యోగాలు చేసుకుంటూ దిక్షూచిగా రోల్ మోడల్ చంద్రబాబు అని సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే

రజనీకాంత్ కు అవగాహన లేకుండా మాట్లాడారని మంత్రి రోజా పిచ్చాపాటి వ్యాఖ్యలు చెయ్యటం హాస్యాస్పదంగా ఉందని కోండ్రు అన్నారు,దేశంలోనే మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది అభిమానులు మరియు రాజకీయ పరిజ్ఞానం ఉన్న రజనీకాంత్ మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను

వైసీపీ నేతలు మరియు మంత్రి అంబటి రాంబాబు విమర్శలు చెయ్యడం వాళ్ళ నీచ సంస్కృతికి వదిలేస్తున్నామన్నారు,సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ను విమర్శించే అర్హత హక్కు వైసీపీ నేతలకు లేదని కోండ్రు అన్నారు,చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయాల్లో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ,చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా,చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్నపదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను,పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించిందని కోండ్రు అన్నారు,

సమర్థవంతమైన ఆర్థిక విధానాలే నిజాయితీగల రాజకీయాలకు బాటలు అని నమ్మి, ఆర్థిక సంస్కరణల ద్వారా నిరూపించి చూపిన మొదటి ఆర్థిక రాజకీయవేత్త చంద్రబాబు అని మాజీ మంత్రి కోండ్రు అన్నారు,

# దివీస్ లో ముగిసిన భద్రతా మహోత్సవాలు




భీమునిపట్నం : విజయబాను న్యూస్ : కర్మాగారంలో పనిచేసే ప్రతీ కార్మికుడి భద్రతకు చర్యలు తీసుకోవడం సాధారణంగా అన్ని యాజమాన్యాలు చేస్తాయని కానీ ప్రతి కార్మికుడి కి భద్రతపై అవగాహన కలిగించను అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడు తీసుకోవలసిన చర్యలు మరియు విపత్తులే జరగకుండా అనుక్షణం అప్రమత్తత కలిగి ఉండేలా చేయడం దివిస్ యాజమాన్యం లాంటి నిబద్ధత కలిగిన యాజమాన్యాలు మాత్రమే చేస్తాయని కర్మాగార శాఖ డైరెక్టర్ డి చంద్రశేఖర్ వర్మ అన్నారు గత నెల రోజులుగా దివిస్ లో జరిగిన భద్రత మాసో ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ భద్రత ఉత్సవాలను నిర్వహించడమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు కర్మాగారంలోని ప్రతి విభాగం నుండి కార్మికులను ప్రోత్స హిస్తూ వివిధ రకాలైన పోటీలను నిర్వహించడం ముఖ్యంగా కర్మాగారంలో పనిచేసే మహిళ ఉద్యోగులను సైతం భద్రత సంబంధిత విషయాలలో భాగస్వాములను చేయడం అభినందనీయమని అన్నారు. దివిస్ కర్మాగారాల భద్రత పై ప్రచురించిన కరపత్రంను చంద్రశేఖర్ వర్మ మదుసూ ధన రావు లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి శివ శంకర్ రెడ్డి, దివిస్ ఉపాధ్యక్షులు ఎస్ దేవేంద్ర రావు ఎస్ వి రమణ జనరల్ మేనేజర్లు కె.సుబ్బారావు,వై ఎస్ కోటేశ్వర రావు ఎం ఎస్ ఎన్ రావు, భద్రత విభాగపు అధికారులు చంద్ర శేఖర్, ఐ ఎల్ ప్రసాద్ ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో "స్వచ్ఛ్ సర్వేక్షణ్'




గాజువాక (విజయభాను న్యూస్) : పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేయవలసిన భాద్యత అందరిపై వుందని 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా వైస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి అన్నారు. జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం ఆధ్వర్యంలో 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ లో శనివారం నిర్వహించిన స్వచ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో తిప్పల వంశీ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని పారిశుధ్య కార్మికలకు పనిముట్లను, స్థానికలకు తడి పొడి చెత్త బకెట్లను,గుడ్డ సంచులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ఆయన కోరారు. తడి పొడి చెత్తలను వేరు వేరు చేసి జీవీఎంసీ సిబ్బందికి అందచేయాలనీ కోరారు. స్వచ్ సర్వేక్షణ్ ద్వారా ప్రజల్లో ఒక బాధ్యతాయుత ధోరణిని అలవరచడం జరిగిం దిన్నారు. అదేవిదంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం అందరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం. ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్,ఏ.ఈ వెంకటరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు,బోడ్డి గోవిందా,వెంపడ ప్రసాద్,దుర్గారెడ్డి, లోకేష్,ప్రసాదు,శికు రమణ,మండల గోవిందా,గురుసు రామలక్ష్మి,నర్సీపట్నం నాయుడు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ షిరిడి సాయి ఆలయ వార్షికోత్సవం



గాజువాక (విజయభాను న్యూస్) : పాతనగరం బైరాగి మఠంలో సౌత్ షిరిడి సాయిబాబా మందిర 25వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబావారికి పంచామృత అభిషేకములు ప్రత్యేక పూజలు మంగళధ్వని వేద మంత్రాలతో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. సన్నిధిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా 2000 మందికి (నారాయణ సేవ) అన్న ప్రసాద వితరణ నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జి నూకేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్ కృష్ణమూర్తి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్, డివి బాలాజీ కుమార్, ఎస్ సోమరాజు అధిక సంఖ్యలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

# మే డే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలి



ములగాడ (విజయభాను న్యూస్) : హిందూస్థాన్ షిప్ యార్డ్ టి ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో పరిశ్రమ ముఖ ద్వారం వద్ద ప్ల కార్డుల ప్రదర్శన శనివారం జరిగింది.

మే ఒకటి న రాష్ట్ర టి ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో జరిగే మే డే ఉత్సవాలు గాజువాక లంక గ్రౌండ్ లో జరగనున్న కారణం గా షిప్ యార్డ్ యావత్ కార్మికులు పాల్గొనేలా షిప్ యార్డ్ టి ఎన్ టి యూ సి అధ్యక్షులు రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి రమేష్ గారు పిలుపు నిచ్చారు.

# లీడ్స్ కనెక్ట్, ఇక్రిశాట్ అవగాహన ఒప్పందం

## - వ్యవసాయంలో స్థిరమైన వృద్ధే లక్ష్యం

విశాఖపట్నం : వ్యవసాయ అంతరాలను తొలగించడం, ఉత్పత్తులకు సరైన మార్కెట్లు కల్పించడం, ఫిన్టెక్ మద్దతు అందించడమే లక్ష్యంగా లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్, అగ్రిబిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్ (ఏఐపీ-ఇక్రిశాట్) తో ఎంవోయు చేసుకున్నాయి. హైదరాబాదులోని ఇక్రిశాట్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నవనీత్ రవికర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి సంస్థలకు (ఎఫ్పీవో) మార్కెటింగ్ వ్యూహాలపై అవగాహన కల్పించామన్నారు.

ఇక్రిశాట్లోని గ్లోబల్ రీసెర్చ్ ప్రోగ్రామ్ ఎనేబుల్ సిస్టమ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు డైరెక్టర్‌గా మార్చి 2022లో చేరిన ఘనా పౌరుడైన విక్టర్ అఫారి సెఫాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశామన్నారు. మిరప, పప్పులు, పసుపు విలువ గొలుసుపై ఇప్పటికే పని చేస్తున్న లీడ్స్ కనెక్ట్, ఈ ఎంవోయూ వ్యవసాయ-విలువ గొలుసులోని అగాధాలను మూసివేయడానికి లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్‌తో సహకరించడానికి సీబీబీవో, ఎఫ్పీవో లు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) పాన్ ఇండియా కోసం కొత్త మార్గాలను మరింత తెరుస్తుందన్నారు. రైతుల అవసరాలు, వారి ఉత్పత్తులకు మంచి ధరను అందించడం ద్వారా సంఘాలను బలోపేతం చేయడం ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడం ముఖ్యమన్నారు. ఇక్రిశాట్తో ఈ సహకారం ఆఫ్రికాలో వ్యవసాయ సమాజ అభ్యున్నతి కోసం పని చేసే సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపారు.

# శిష్టకరణ మెరిట్ విద్యార్థుల స్కాలర్షిప్ జాబితా విడుదల



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : శిష్టకరణ ఫౌండేషన్ ప్రతీ ఏటా టెన్త్ మరియు ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లను ప్రదానం చేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులకు మే 7వ తేదీన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉపకార వేతనాలు ప్రధానం చేసే జాబితాను శనివారం ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంక్షేమ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని శిష్టకరణాలకు చెందిన విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ లను ప్రధానం చేస్తారు. గత ఏడాది పదవ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు శిష్టకరణం ఫౌండేషన్ అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు మెరిట్ విద్యార్థుల జాబితాను శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణికి అందజేశారు.

# ఘనంగా హెచ్ ఎస్ ఎల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ మూర్తి కు సన్మానం




ములగాడ (విజయభాను న్యూస్ ): హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ మూర్తి ఉద్యోగ విరమణ చెందడం తో. శనివారం యూనియన్ ఆఫీస్ లో షిప్ యార్డ్ కార్మికులు ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చంటిబాబు, గౌరవ అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం లో యాజమాన్యం తో రాజీలేకుండ పోరాడి కార్మికుల మన్ననలు పొందారని తెలియజేస్తూ భవిష్యత్ లో కూడా కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యోగ విరమణ చెందిన ప్రధాన కార్యదర్శి రమణమూర్తి సూచనలు, సలహాలు తీసుకుంటూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మికుల కు మరింత మేలు జరిగేలా కృషి చేస్తామని తెలియజేసారు. ప్రధాన కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మిక వర్గానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు కార్యకర్తలు, షిప్ యార్డ్ యావత్ కార్మికవర్గం పాల్గొన్నారు

# పాడేరు లో చలివేంద్రం ఏర్పాటు చేసిన

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. : పాడేరు.. వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహర్తిని తీర్చడానికి ఎంతో దొహధపడుతుందని ఆమె తెలిపారు ఈ సందర్భంగా వేసవి పూర్తయేంత వరకు చలి వేంద్రం కొనసాగుతుందని ఆమె తెలిపారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ కూతంగి సూరిబాబు, డి ఏ ఏ సి ఛైర్మన్ మినుములు సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, జిల్లా పంచాయితీ రాజ్ విభాగ వైసీపీ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, ఎక్స్ ఎంపీపీ సీదరి మంగ్లన్న దొర, ఏఎంసీ సభ్యులు లకే సత్యవతి, స్థానిక.సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు ఎంపీటీసీ సల్ల చిట్టెమ్మ, ఫాస్టర్ మోద బాబురావు,సర్పంచ్ వంతాల సీతమ్మ,నింగ మూర్తి డి ఏ ఏ సి ఈ సభ్యులు మినుముల కన్నా పాత్రుడు, కన్వీనర్లు నాగేంద్ర, నరేష్ సోషల్ మీడియా అల్లాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# టిడిపితోనే బీసీలకు ఆత్మగౌరవం

## – బీసీలపై వైసీపీకి కక్ష – త్వరలో బీసీ సమస్యలపై మేనిఫెస్టో

## – బిసి అఖిలపక్ష సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు



కాకినాడ, (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ఆత్మగౌరవాన్ని, ప్రాధాన్యతను కల్పించినదని ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం బీసీలపై కక్షగట్టినదని పలువురు పేర్కొన్నారు. బీసీ సమస్యలపై సవివరంగా ఒక మేనిఫెస్టోను విడుదల చేస్తామని, వైకాపా ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామని పేర్కొన్నారు. శనివారం టిడిపి ఆధ్వర్యంలో బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం నాయకులతో కలిసి కాకినాడలోని సూర్య కళామందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహించగా వివిధ ప్రజా సంఘాలకు, రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వారంతా అధికార వైకాపా ప్రభుత్వం బీసీల గొంతు నొక్కుతుందంటూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభించారు.

ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలే అండగా, బలంగా ఉన్నారని అందువల్ల బీసీ సమస్యలను అధ్యయనం చేసి త్వరలోనే ఒక మేనిఫెస్టోని తమ కమిటీ ఆధ్వర్యంలో తీసుకొస్తామన్నారు. అలాగే ఈ గడిచిన నాలుగేళ్లలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు వైకాపా ప్రభుత్వం చేసింది ఏమీ లేదని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ జగన్ బాబాయ్ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర ఉంచేలా చేశారన్నారు. 54 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్లు ఒక్క రూపాయి కూడా నిధులను విడుదల చేయకుండా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ వారిని మోసం చేశారన్నారు. తమ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు సుమారు వంద నుండి రెండు వందల కోట్ల రూపాయలు మిగిల్చిందని దాన్ని ఆ కార్పొరేషన్లకు ఖర్చు చేయకపోగా ఆ నిధులను పక్కదారికి మళ్ళించారని చెప్పారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశం కల్పిస్తామని గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే ప్రస్తుతం జగన్ ప్రభుత్వం 24% తగ్గించి వారిపై కక్ష సాధించిందన్నారు. 1996లో లోటు బడ్జెట్తో ఉన్న రాష్ట్రానికి సీఎం చంద్రబాబు తమ దూర దృష్టితో ఆర్థికంగా ఆంధ్రాను బలోపేతం చేశారన్నారు. ప్రస్తుతం జగన్ ముందుచూపు లేకపోవడం, అతని అవినీతి వల్ల పరిశ్రమలు రాక ఆంధ్ర ప్రదేశ్ అప్పుల్లో కూరుకుపోయిందని అచ్చన్నాయుడు విమర్శించాడు.

తెలుగుదేశం పార్టీకి బీసీలే నాటి నుంచి నేటి వరకు అండగా ఉన్నారని మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే బీసీలకు అవసరమైన నిధులను ఏర్పాటు చేసి తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో సమగ్ర జన గణన జరగాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, గత నాలుగేళ్లలో దారి మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలని, రిజర్వేషన్లను 34 శాతానికి కల్పించాలని, బీసీలపై దాడుల నియంత్రణ చట్టం కావాలని, నామినేట్ పదవుల్లో బీసీలకు తొలి ప్రాధాన్యత వంటి పలు తీర్మానాలను ఆమోదించారు.

ఈ సమావేశానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించగా ఇంకా నాయకులు యనమల రామకృష్ణుడు, కిమిడి కళా వెంకట్రావు, రెడ్డి సుబ్రమణ్యం, కెఎస్ జవహర్, దువ్వారపు రామారావు, బండారు సత్య నారాయణ మూర్తి, జ్యోతుల నవీన్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు, కిమిడి కళా వెంకట్రావు, వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), సిపిఐ రాష్ట్ర సభ్యులు తాటిపాక మధు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దువ్వా శేష బాబ్జి, జగ్గారపు మల్లికార్జున్ , మాకిరెడ్డి భాస్కర్ గణేష్, పిట్టా వరప్రసాద్, గొల్లపల్లి సూర్యారావు, ఆదిరెడ్డి అప్పారావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్

# క్యాన్సర్ బాధితుడికి అండగా ఉంటాం

### క్యాన్సర్ బాధితుడికి 50వేలు ఆర్థిక సాయం అందజేసిన కొండా రాజీవ్ గాంధీ



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 44 వ వార్డు పరిధి రాంచంద్ర నగర్, గ్రీన్ బెల్ట్ రోడ్ లో నివాసం ఉంటున్న గూడెపు సింహాచలం (చిట్టిబాబు) గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ఆరోగ్య శ్రీ పథకం క్రింద మెడికవర్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స జరుగుతున్నప్పటికి ఇటీవల రోజులలో ఆరోగ్యం మరింత ఎక్కువ క్షిణించింది. చిట్టిబాబు ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా వున్నారు. భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉండే ఆ కుటుంబాన్ని చిట్టిబాబు ఆటో నడుపుతూ పోశించేవాడు. క్యాన్సర్ వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టిమిట్టడుతున్న ఆ కుటుంబానికి తోడు ఉండాలనే ఆలోచనతో చుట్టుపక్కల నివాసం ఉండే వారు అంతా కలిసి 51 వేల రూపాయిలు చందాలు వేసుకుని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ చేతుల మీదగా అందజేశారు. కొండా రాజీవ్ గాంధీ అక్కడ నుండే ఉత్తర నియోజకవర్గం కోఆర్డినేటర్ కేకే రాజు తో ఫోన్ మాట్లాడి కుటుంబానికి అండగా ఉండాలని కోరగా కేకే రాజు సానుకూలంగా స్పందించారని కొండా తెలిపారు. ఈ కార్యక్రమం లో హరినాథ్ రెడ్డి, సత్య శివ కుమారి, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు నినాదం మారుమోగుతుంది

### డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు




మాడుగుల (విజయభాను న్యూస్) : ఈ నెల 7 వ తేదీ నుండి వైఎస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించి, ఇందులో భాగంగా 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలు వారి కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలం లోని ఎమ్.కోడూరు లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెప్పినట్లుగా ఈ రోజు జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే తుది ఫలితాలను మీ ముందు ప్రకటిస్తున్నామని. సర్వే ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఈ కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయి. జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని ప్రకటించడానికి మేము గర్విస్తున్నాము! ఆంధ్రప్రదేశ్ ప్రజలు సీఎం జగనన్న ప్రభుత్వానికి చూపిన మద్దతు చారిత్రాత్మకమే కాక, ప్రజలు స్వచ్ఛందంగా వారి అభిప్రాయాలు వ్యక్తం చేసిన గొప్ప కార్యక్రమం ఈ మెగా పీపుల్స్ సర్వే అని అయన అన్నారు.కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా.. భారీ స్థాయిలో పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చింది. నిష్పక్షంగా సాగిన ఈ సర్వేని నిర్వహించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు.

సీఎం జగన్ పై తమకున్న నమ్మకాన్ని స్వచ్ఛందంగా తెలియజేసి నందుకు రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్ సీపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోందని, అంతేకాకుండా ఈ సాహసోపేతమైన కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ క్యాడర్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. సర్వేకు రాష్ట్ర వ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలు ఇచ్చిన మద్దతు, ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం మరింత పెంచేలా అదే శక్తి, అదే ఉత్సాహంతో సుపరిపాలనను కొనసాగిస్తామని మేము హామీ ఇస్తున్నాం అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి రామ ధర్మజ, జెడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ్ పార్టీ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటితో ఆస్తి పన్ను రాయితీ గడువు పూర్తి

## – ఆదివారం సౌకర్య కేంద్రాలు పని చేస్తాయి

## – జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నేటితో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను రాయితీ గడువు పూర్తవుతుందని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం 30వ తేదీలోగా ఆస్తి పన్ను ఏక మొత్తంలో చెల్లించిన యెడల 5 శాతం రాయితీ కల్పించిందని, దీని గడుపు నేటితో ముగిస్తుందని, కావున 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను పూర్తిగా చెల్లించి ఐదు శాతం రాయితీ పొందగలరని కమిషనర్ తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ ఆదివారం అయినప్పటికీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోన్ల కార్యాలయంలోని గల సౌకర్య కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయని, కావున ఆస్తి పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐదు శాతం రాయితీ పొందడంతో పాటు నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జగనన్నకి చెబుదాం ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించండి

## – బీచ్ పెట్రోలింగ్ సిబ్బంది చీకటిగా ఉండే ప్రాంతాలపై దృష్టి సారించండి

## – మహిళా సంబంధిత కేసుల్లో జాప్యం లేకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ తో పరిష్కరించండి

## – ఎస.ఇ.బీ టీములతో విద్యాసంస్థల వద్ద నిఘా పెంచండి

## – నెలవారీ రివ్యూ మీటింగ్ లో పోలీసు అధికారులకు సిపి త్రివిక్రమ వర్మ ఆదేశాలు




విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): " జగనన్న కి చెబుదాం" అనే కార్యక్రమనికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వచ్చిన పిర్యదులకు తక్షణమే స్పందించి, త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ త్రివిక్రమ వర్మ అధికారులకు ఆదేశించారు. సీపీ డా. సి.యం. త్రివిక్రమ వర్మ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డి.సి.పి-1(ఎల్ & ఓ) వి. విద్య సాగర్ నాయుడు,డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, డి.సి.పి-2(ఎల్ & ఓ) కే.ఆనంద రెడ్డి లతో పాటుగా ఏడీసీపీలు, ఏసీపి లు, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ బీచ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది చీకటిగా వుండే ప్రాంతాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలి అని, ప్రత్యేకంగా బీచ్ పెట్రోలింగ్ కోసమే వినియోగిస్తున్న ఈసుజు వెహికల్స్ తో క్రైమ్ ఎక్కువుగా జరగడానికి అవకాశం వుండే ప్రాంతాలపై ఎక్కువుగా దృష్టి పెట్టాలనీ, ఏసిపి స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే రౌడీ షీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. కేజీహెచ్ హాస్పిటల్ తరహాలో విమ్స్ హాస్పిటల్ లో కూడా ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు.లోక్ అదాలత్ గతంలో కంటే ఈ సారి మరింత ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు. చైన్ స్నాచింగ్ జరిగిన సందర్భాలలో ట్రాఫిక్, క్రైమ్ మరియు లా & ఆర్డర్ పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, స్నాచింగ్ లు జరగకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎస్.ఈ.బీ టీంలుగా ఏర్పడి నగరంలో వున్న విద్యాసంస్థలు వద్ద నిఘా ఉండేలా మరియు ప్రముఖ ప్రాంతాల్లో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై బ్యానర్స్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు. బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలు నగరంలో ఎక్కడ జరగకుండా నిరోధించాలని సూచించారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. క్రైమ్ మరియు ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు.కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సీనియర్ అధికారులు పోలీస్ స్టేషన్ సందర్శన పై ఆరా తీశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com